

అనేకమంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా మిగిలిపోవడానికి కారణం వారిలో ఉద్యోగ నైపుణ్యాలు తక్కువగా ఉండడమే అని పర్పుల్ లీప్ నిర్వహించిన ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ఇండెక్స్ సర్వే పేర్కొంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వే ప్రకారం ఇంజనీరింగ్ విద్యర్థుల్లో పూర్తి స్థాయి ఎంప్లాయబిలిటీ స్కిల్స్ కలిగినవారు 7% మాత్రమే ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఈ నేపథ్యంలో ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అంటే ఏమిటి? వాటిని మెరుగుపరచుకోవడం ఎలా? అనే అంశాలు తెలుసుకుందాం.

# ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఎంప్లాయబిలిటీ

మన దేశంలో ఇంజనీరింగ్ విద్యార్థుల్లో 90% మందికి పైగా ఉద్యోగ నైపుణ్యాలను (ఎంప్లాయబిలిటీ స్కిల్స్) పొందలేకపోతున్నారని ఎంట్రీలెవెల్ మేనేజ్‌మెంట్ శిక్షణాసంస్థ పర్పుల్ లీప్ నిర్వహించిన అధ్యయనం తెలియచేస్తోంది. భారతదేశంలో 95 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 9,000 మంది విద్యార్థులపై పర్పుల్‌లీప్ సర్వే నిర్వహించింది. దీనిలో మన రాష్ట్రానికి చెందిన 15 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు కూడా ఉన్నారు.

అసెస్‌మెంట్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్స్, వ్యక్తిగత ఇంటర్వ్యూ వంటి వివిధ పరీక్షల ఆధారంగా పర్పుల్ లీప్ సంస్థ విద్యార్థుల నైపుణ్యాలను మదింపు చేసేందుకు అసెస్‌మెంట్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూ వంటి విభాగాల్లో నైపుణ్యాలను పరిగణనలోనికి తీసుకుంది.

## కంపెనీలకు ఏం కావాలి?

గతంలో విద్యార్థులు రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్ (RRR) వంటి ప్రాథమిక నైపుణ్యాలుంటే ఉద్యోగం సంపాదించుకునేవారు. కానీ నేడు పెరుగుతున్న పోటీ దృష్ట్యా ప్రాథమిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, టెక్నికల్ స్కిల్స్ కూడా అభ్యర్థులకు అవసరమవుతున్నాయి. కంపెనీలు కూడా అలాంటి అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్నాయి.

## సర్వేలోని ముఖ్యాంశాలు

పర్పుల్ లీప్ నిర్వహించిన సర్వేలో ఫలితాలు అంత ఆశాజనకంగా లేవు. వీటిలోని ముఖ్యాంశాలు

- ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన వారిలో 7% మంది విద్యార్థులు మాత్రమే ఉద్యోగ నైపుణ్యాలను కలిగి ఉన్నారు. మిగతావారు కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, టెక్నికల్ స్కిల్స్‌లలో ఏదో ఒకదానిలో వెనుకబడి ఉన్నారు.
- చిన్న, మధ్య స్థాయి పట్టణాల్లో విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ప్రధాన అవరోధంగా మారాయి.
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌లో 80% మంది విద్యార్థులు కనీసం సాధారణ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచ లేదు.
- ఐటి ఇండస్ట్రీకి సంబంధించి 60% కన్నా ఎక్కువ మంది విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్‌లో తగిన స్థాయిని అందుకోలేకపోతున్నారు.
- టెక్నికల్ స్కిల్స్ ఉన్న విద్యార్థుల్లో తక్షణ నియామకానికి అర్హులైన వారు తక్కువగా ఉన్నారు. వీరికి మరలా రిక్రూట్ చేసుకున్న సంస్థలు 3-4 నెలల శిక్షణ ఇవ్వవలసి వస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

- ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 80% మంది విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ తగిన స్థాయిలో కలిగి లేరు.
- ప్రాబ్లమ్ సాల్వింగ్, టెక్నికల్ స్కిల్స్‌లో కూడా మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులు వెనుకబడి ఉన్నారు.
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ జాతీయ సగటు 35% గా ఉంటే ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల సగటు 25% మాత్రమే ఉంది.
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ తగినంతగా లేకపోవడం వల్ల చాలామంది ఇంజనీరింగ్ పూర్తయినప్పటికీ నాన్ టెక్నికల్ ఉద్యోగాలతో సరిపెట్టుకోవలసి వస్తోంది
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెంచడం ద్వారా ఉద్యోగాలు పొందేవారి శాతం 7 నుంచి 16కు పెంచవచ్చు.
- సర్వే చేసిన వారిలో 36 శాతం మంది విద్యార్థులు తగిన నైపుణ్యాలు పొందలేకపోవడం వల్ల ఇంజనీరింగ్ సంబంధిత రంగాలలో ఉద్యోగం చేసే అవకాశం లేదు.
- తక్కువ నైపుణ్యం గల విద్యార్థులను ఉద్యోగులుగా తీసుకొని వారికి శిక్షణ ఇవ్వడం అదనపు ఖర్చుగా ప్రస్తుతం సంస్థలు భావిస్తున్నాయి.
- విద్యార్థులలో 25% కన్నా ఎక్కువ మంది (30-40%) ఆశాజనకమైన పనితీరు కనబరుస్తున్నారు. వీరు తగు శిక్షణ ద్వారా ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు.

## స్కిల్స్ పెంపొందించుకోవడం ఎలా?

### కమ్యూనికేషన్ స్కిల్స్

**రీడింగ్ :** దినపత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలి. మొదటగా కనీసం 10 నిమిషాల పాటు దినపత్రికను చదవండి. మీరు చదివిన దాని సారాంశాన్ని నాలుగు లైన్లలో రాయండి. వీలైతే మీ స్నేహితునితో మీరు రాసిన విషయాన్ని చర్చించండి.

**క్రిటికల్ రీజనింగ్ :** ఫాక్ట్‌కు, అభిప్రాయానికి మధ్య తేడా గమనించండి. మీ అభిప్రాయం చెప్పమన్నప్పుడు మీరు ఆ విషయంలో ఏకీభవిస్తున్నారో, లేదో తెలియచేయండి. అయితే మీ వాదన తాత్వికంగా సరైనదై ఉండాలి.

**రైటింగ్ :** మీకు ఇంటర్నెట్ యాక్సిక్ ఉంటే బ్లాగ్‌లలో రాయడం అలవాటు చేసుకోండి. ఇంటర్నెట్ యాక్సిస్ లేకపోతే డైరీ రాయడం అలవాటు చేసుకోండి.

### ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్

సమస్య కారణం - వాటి అన్వేషణ, వానికి సొల్యూషన్స్‌ను తయారుచేసుకోవడం, వానిలో ఉత్తమమైన దాన్ని ఎన్నుకోవడం మొదలైన వానితో కూడిన సమస్యాసాధన నమూనాను నిజ జీవిత సమస్యలకు అన్వయించుకోండి.

### టెక్నికల్ స్కిల్స్

- మీ ఫీల్డ్‌కు సంబంధించి తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోండి. వాటిలో అన్వయించడానికి వీలయిన వాటిని గుర్తించండి. మీ కరికులంలో భాగంగా చేయవలసిన ప్రాజెక్టు వర్క్‌లను సొంతగా చేయండి. ఇతర సంస్థల నుంచి తెచ్చుకోవడం, కాపీ చేయడం చేయవద్దు.
- అవసరమైతే పర్పుల్ లీప్ వంటి ప్రొఫెషనల్ సంస్థల సహాయం తీసుకోండి.



"ప్రస్తుత కాలం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం నిరుద్యోగుల సంఖ్యను గణనీయంగా పెంచనుంది. దీనితో ఎంట్రీ లెవెల్ ప్రొఫెషనల్స్ ప్రత్యేకించి ఉద్యోగం పొందేందుకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు లేనివారు ఉద్యోగం పొందడం కష్టమవుతుంది. నేడు ఎన్నో కంపెనీలు, కొత్తగా ఉద్యోగంలో చేరినవారు మొదటి రోజు నుంచే సమర్థంగా పనిచేయాలని ఆశిస్తున్నాయి. శిక్షణ పేరిట వారిపై డబ్బును, సమయాన్ని వెచ్చించేందుకు అవి సిద్ధంగా లేవు. వీటన్నిటి అర్థం ఒకటే. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలి. పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా ఉండాలి. ఏదో కాలేజీకి వెళ్లాం, చదువు పూర్తి చేసుకున్నాం అంటే సరిపోదు".

– అమిత్ బన్సాల్, సిఇఓ, పర్పుల్ లీప్

## ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అంటే....

ఉద్యోగ సాధనకు కావలసిన నైపుణ్యాలను ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అంటారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ సైన్స్ అండ్ ట్రైనింగ్ (DEST), ద ఆస్ట్రేలియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ద బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా రూపొందించిన ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ఈ కింది విధంగా ఉన్నాయి.

### INITIATIVE

- Adapting to new situations
- Developing a strategic long-term vision
- Being creative
- Identifying opportunities not obvious to others
- Translating ideas into action
- Initiating innovative solutions

### COMMUNICATION

- Listening and understanding
- Speaking clearly and directly
- Negotiating responsively
- Empathising
- Understanding the needs of customers
- Persuading effectively
- Establishing and using networks
- Being assertive
- Sharing information
- Speaking and writing in languages other than English.

### TEAMWORK

- Working with people of different Groups
- Working as an individual and as a member of a team
- Testing assumptions, taking the context of data and circumstances into account
- Resolving customer concerns in relation to complex project issues.

### SELF-MANAGEMENT

- Having a personal vision and goals
- Evaluating and monitoring own performance
- Articulating own ideas and vision
- Taking responsibility.

### PLANNING

- Managing time and priorities - setting timelines, coordinating tasks for self and others
- Being resourceful
- Taking initiative and making decisions
- Adapting resource allocations to cope with contingencies
- Establishing clear project goals and deliverables
- Allocating people and resources to tasks
- Planning the use of resources including time



- Knowing how to define a role as part of a team
- Applying teamwork skills to a range of situations eg, crisis
- Coaching, mentoring, and giving feedback.

### TECHNOLOGY

- Having a range of basic IT skills
- Using IT to organise data
- Being willing to learn new IT skills
- Having the occupational health and safety knowledge to apply technology

### PROBLEM SOLVING

- Developing creative, innovative solutions
- Developing practical solutions
- Showing independence and initiative in identifying problems and solving them
- Solving problems in teams
- Applying a range of strategies to problem solving
- Applying problem-solving strategies across a range of areas
- Participating in continuous improvement and planning
- Developing a vision and a proactive plan to accompany it
- Predicting - weighing up risk, evaluating alternatives, applying evaluation criteria
- Collecting, analysing, and organising information

### LEARNING

- Managing own learning
- Contributing to the learning community at the workplace
- Using a range of mediums to learn - mentoring, peer support, networking, IT, courses
- Applying learning to technical issues (eg, products) and people issues (eg, interpersonal)
- Having enthusiasm for ongoing learning
- Being willing to learn in any setting, on and off the job
- Being open to new ideas and techniques
- Being prepared to invest time and effort in learning new skills
- Acknowledging the need to learn in order to accommodate change.